RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 273 పేజీలు - 08 శుక్రవారం 28 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం

- ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమం
- క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 27: దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అలథెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీసా్తయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోవడానికి యువశక్తితో మిగతా2లో...

## మీరాలం చెరువుకు మహార్దశ

- పర్యాటక కేంద్రంగా అభివృద్ధి
- ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం
- పనులను పరిశీలించిన సిఎం రేవంత్



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27: హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు , వినోదాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును అకస్మికంగా పరిశీలించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు , సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని అధికారులతో మిగతా2లో...

## యశోదాలో గవర్నర్‌కు సిఎం పరామర్శ



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27:అనారోగ్యంతో హై టెక్ సిటీ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను సిఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలసి వెళ్లిన సిఎం గవర్నర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసారు. ఈ మేరకు గవర్నర్ ఆరోగ్యంపై వైద్యులను ఆరా తీసారు.

## ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

- అధిష్టానం తీసుకునే నిర్ణయం అందరికీ శిరోధార్యం
- కాంగ్రెస్‌లో వ్యక్తిగత కోపాలకు తావు లేదన్న మహేశ్ గౌడ్



తొలి అక్షరం/నిజామాబాద్,ఆగస్టు 27: మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ మిగతా2లో...

## 1,600 మంది గల్లంతు



తొలి అక్షరం/నేపాల్,ఆగస్టు 27: నేపాల్-టిబెట్ సరహద్దుల వెంబడి సంభవించిన మెరుపు వరదల బీభత్సంలో 288 మంది భారతీయులు గల్లంతయ్యారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ప్రకటించింది. మరో 200 మంది భారతీయ పౌరులు చైనా వైపు టిబెట్‌లో చిక్కుకుపోయినట్టు తెలిపింది. వారికి సహాయం అందించేందుకు రెండు దేశాల అధికారులతో భారత్ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్టు పేర్కొంది. నేపాల్‌లో సహాయక చర్యలు వేగం పుంజుకున్న నేపథ్యంలో సంక్షోభాన్ని అధిగమించేందుకు ఆ దేశానికి భారత్ భుజం భుజం కలిగి అండగా మిగతా2లో...

## బిఆర్ఎస్ హస్తగతానికి హరీష్‌రావు కుట్ర: కల్వకుంట్ల కవిత



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27:బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు ఆ పార్టీ నేత హరీష్ రావు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఇందుకోసం తెరవెనుక కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. ఇటీవలే మెదక్ జిల్లా ఎంఎల్ఎలతో హరీష్ రహస్య మంతనాలు నిర్వహించారని, ఆ సమావేశంలో ఉన్న ఒకరు తనకు ఈ విషయాలు చెప్పారని అన్నారు. కెసిఆర్ వారసత్వం కెటిఆర్‌కు రావద్దని ఆ సమావేశంలో మిగతా2లో...



## కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి: హరీశ్‌రావు

తొలి అక్షరం/హనుమకొండ,ఆగస్టు 27: పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. హనుమకొండలో పాలిటెక్నిక్ విద్యార్థులు ఆయనను కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

- మరో 25 ఏళ్లపాటు ఇలాగే కొనసాగాలి
- ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు
- ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ
- తక్షణం అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 27: లోక్‌సభ నియోజకవర్గాలను యధావిధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే డిలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి, మీరు ఏమనుకుంటున్నారో చర్చించాలని కూడా అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన మిగతా2లో...

## ఎలక్ట్రిక్ ఆటోలకు రూ. లక్షన్నర సబ్సిడీ



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27:రాష్ట్రాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు రవాణా రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో వాయు, శబ్ద కాలుష్యాలను తగ్గించడంతో పాటు ఆటో డ్రైవర్లపై ఇంధన భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా 'తెలంగాణ ఆటోరిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్- 2026'ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ పథకం ద్వారా తొలి విడతలో భాగంగా 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ కోసం ప్రభుత్వం రూ. 200 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. హైదరాబాద్‌లోని కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని(ఓఆర్ఆర్ లోపు) పాత పెట్రోల్, డీజిల్ ఆటో డ్రైవర్లకు ఈ పథకం వర్తిస్తుంది. మిగతా2లో...

## ఈషా ఫౌండేషన్‌లో విషాద ఛాయలు

- 80 మంది సంస్థ యాత్రికులు వరదల్లో గల్లంతు
- కన్నీటి పర్యంతం అయిని జగ్గీవాసుదేవ్



2లో

# మీరాలం చెరువుకు మహర్దశ


(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించిన సీఎం, పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 (50.18 శాతం) పైల్స్ పూర్తి కాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 (45.16 శాతం) పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు , ఐలాండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా చెరువులోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించి నీటి నాణ్యతను పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

యువతతో పాటు కుటుంబాలను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ కార్యకలాపాలను అందుబాటులోకి తేనున్నారు. పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు , వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు కానున్నాయి. అంతేకాకుండా, చెరువులో ఉన్న ఐలాండ్లను ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలుగా, టెంట్లు వేసుకునే గ్లాంపింగ్ స్పాట్లుగా , డెస్టినేషన్ వెడ్డింగ్స్, ఈవెంట్లకు అనుకూలమైన వేదికలుగా రూపుదిద్దనున్నారు. ఈ నాణ్యమైన సౌకర్యాల కోసం పిపిపి విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి స్థానికులకు ఉపాధి కల్పిస్తారు. సమీపంలోనే ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని సమగ్రంగా అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. దీనివల్ల జూ పార్క్ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఒకే పర్యటనలో చెరువు అందాలు, జలక్రీడలు , కుటుంబ వినోదాన్ని పొందగలుగుతారు. విమానాశ్రయానికి సమీపంలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి చెందితే, హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుంది.

# ఘనంగా మాచారెడ్డి పీఏసిఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27:** మాచారెడ్డి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ తోపాటు పాలకవర్గ సభ్యులు పమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందించడంలో పీఎసిఎస్‌లు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, సాగునీటి వనరుల అభివృద్ధి, రైతు బీమా వంటి కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మాచారెడ్డి పీఏసిఎస్ నూతన చైర్మన్ నౌసిలాల్ నాయక్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన షబ్బీర్ అలీ రైతులు పాలకవర్గంపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమానంగా సేవలు అందించాలని సూచించారు. సంఘంను ఆర్థికంగా బలోపేతం చేస్తూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ నర్సింగరావు, కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాచారెడ్డి సర్పంచ్ సంతోష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మాజీ సొసైటీ చైర్మన్లు పూల్ చంద్, స్వామిగౌడ్, రాజమౌళి, సత్యనారాయణ, బాలరాజుగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ ఆటోలకు రూ. లక్షన్నర సబ్సిడీ

(మొదటి పేజీ తరువాయి)

దీని ద్వారా డ్రైవర్ల కోసం రెండు ప్రధాన ఆప్షన్లను అధికారులు అందుబాటులోకి తెచ్చారు.మొదటి ఆప్షన్ కింద ఉన్న పాత ఆటో ఇనుప చట్రం(ఫ్రేమ్)ను అలాగే ఉంచి, పెట్రోల్ లేదా డీజిల్ ఇంజిన్ స్థానంలో ఏఐఎస్ 123 ప్రమాణాలు కలిగిన ఎలక్ట్రిక్ కిట్‌ను (ఫిక్స్‌డ్ లేదా స్వాపింగ్ బ్యాటరీతో) అమర్చుకోవచ్చు. రెండవ ఆప్షన్ కింద పాత ఆటోను స్క్రాప్ చేసి, కొత్త ఎలక్ట్రిక్ ఆటోను కొనుగోలు చేయవచ్చు. ఈ ప్రక్రియ మొత్తాన్ని 16 వారాల ప్రణాళికతో ఆన్‌లైన్ ద్వారా పూర్తి పారదర్శకంగా అమలు చేయనున్నారు. ఇలా కొత్త ఈవీ ఆటోలను కొనుగోలు చేసే డ్రైవర్లకు ప్రభుత్వం రూ. 1.5 లక్షల వరకు సబ్సిడీని అందజేయనుంది. ఈ పథకం అమల్లోకి వస్తే ఆటో డ్రైవర్లకు ఇంధన ఖర్చులు పూర్తిగా తగ్గి ఆర్థికంగా భారీ లబ్ది చేకూరనుంది. అలాగే, నగరంలో కాలుష్యం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. త్వరలోనే ఈ ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది.



# యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

(మొదటి పేజీ తరువాయి)

బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు సర్వపక్ష సమావేశం నిర్వహించాలని, రాజకీయ పార్టీలు ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఆయన కోరారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 ఏప్రిల్ 17వ తేదీన లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించలేక పోయిందని పేర్కొన్నారు. అటువంటి విధానాన్ని మళ్లీ పునరావృతం చేయవద్దని కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ఎలాంటి నిర్ణయానికైనా కాంగ్రెస్, విపక్ష కూట మి మద్దతు ఇవ్వబోదని ఖర్గే తేల్చి చెప్పారు. లోక్‌సభ స్థానాలను పెంచేందుకు కేంద్రం ప్రయత్ని స్తోందని, ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో కల్పించే 33 శాతం రిజర్వేషన్లను డీలిమి టేషన్ పక్రియతో ముడిపెట్టడాన్ని ఖర్గే తప్పుపట్టారు. ఈ అంశంపై తాను గతంలో జులై 16న కూడా లేఖ రాశానని, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పం దన రాకపోవడంతో తాజా పరిణామాల నేపథ్యంలో మోదీకి మళ్లీ లేఖ రాయాల్సి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ మాట్లాడుతూ.. 97 జివోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాన విద్యార్థుల ఉద్యమాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. జెన్‌జీ ఉద్యమాలపై కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఏంటని దుయ్యబట్టారు. అంతకు ముందు హనుమకొండలోని కలెక్టరేట్ వద్ద టిఎన్‌జివొలు నిర్వహించిన ధర్నాలో హరీశ్ రావు మద్దతు తెలిపారు. దీంతో పోలీసులు అయన్ను అరెస్టు చేసి సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడుదల చేశారు.

# రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 27:**
రాష్ట్ర ప్రజలకు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఈ పవిత్రమైన రోజున ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఆడబిడ్డల సంక్షేమం, భద్రత, సాధికారతకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాఖీ పౌర్ణమి పండుగను రాష్ట్ర ప్రజలందరూ సోదరభావంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరారు.

# దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. భారత్ ఒలింపిక్స్‌లో తగిన ప్రాతినిథ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అలథెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామి ఇచ్చారు. డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

# 1,600 మంది గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

నిలుస్తుందని ప్రకటించింది. ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ గురువారంనాడిక్కడ మీడియాతో ఆ వివరాలు తెలియజేశారు. 'ఆచూకీ తెలియకుండా పోయిన 288 మంది భారతీయుల్లో త్రిశూలి-1 విద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది ఉన్నారు. ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం వారి ఆచూకీ కోసం ప్రాజెక్టు అధికారులతో సంప్రదిస్తోంది.తమిళనాడు నుంచి 37 మంది, 49 మందితో కూడిన రెండు పర్యాటక బృందాలు ఉన్నాయి. వీరు సమ్రాట్, ఫ్లై ఎవరెస్ట్ ట్రావెల్ ఏజెన్సీల ద్వారా కైలాస్ మానసరోవర్ యాత్రకు వెళ్లారు. పశ్చిమబెంగాల్ నుంచి 32 మంది, కేరళ నుంచి 33 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన 62 మంది ఉన్నారు. సహాయక చర్యల విషయంలో నేపాల్ అధికారులతో సంప్రదిస్తున్నాం' అని జైశ్వాల్ చెప్పారు. ఇంతవరకూ తమిళనాడుకు చెందిన 21 మందిని కాపాడినట్టు జైశ్వాల్ తెలిపారు. చైనా వైపు 200 మంది భారతీయులు కోసం విజ్ఞప్తి చేస్తున్నారని చెప్పారు. వీరిలో 95 మంది గార్బ్‌స్‌లో ఉన్నారని, వారు నేపాల్‌లోకి ప్రవేశించేందుకు ముందుకు సాగుతున్నారని చెప్పారు. మరో నలుగురు గీలాంగ్ నగరంలో, 13 మంది జుటుల్పుక్‌లో ఉన్నారన వివరించారు. వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో పరిస్థితి ఎక్కడికప్పుడు మారుతోందన్నారు. భారతీయులను రక్షించేందుకు సంబంధిత అధికారులతో భారత నిరంతం సంప్రదింపులు సాగిస్తోందన్నారు.

# ఈషా ఫౌండేషన్‌లో విషాద ఛాయలు

**తొలి అక్షరం/చెన్నై,ఆగస్టు 27:** ఈశా ఫౌండేషన్‌కు చెందిన 80 మంది యాత్రికులు నేపాల్ వరదల్లో గల్లంతైన నేపథ్యంలో సంస్థలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సద్గురు అనుచరులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. సాధారణంగా నవ్వుతూ కనిపించే సద్గురు జగ్గీ వాసుదేవ్ కూడా దుఃఖాన్ని అణుచుకోలేక పోయారు. కైలాశ్ యాత్ర అనంతరం ఈశా ఫౌండేషన్ యాత్రికులు టిబెట్‌లోని గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్ వద్ద ఉన్న సమయంలో వరద ముంచెత్తినట్టు తెలుస్తోంది. టిబెట్‌లో జరిగిందని చెబుతూ సద్గురు కన్నీటిపర్యంతమయ్యారు. గురువారం అక్కడికి వెళదామనుకున్నా కుదరలేదని చెప్పారు. గల్లంతైన వారి గురించి ఇప్పటివరకూ తమకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని అన్నారు. పరిస్థితి చాలా దారుణంగా కనిపిస్తోందని భావోద్వేగానికి లోనయ్యారు. గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్‌లో ఈశా యాత్రికుల బృందం ఉన్న సమయంలో ఆ ప్రాంతాన్ని వరద ముంచెత్తిందని చెప్పారు. తాము ఇమిగ్రేషన్ సెంటర్‌కు వచ్చినట్టు ఈశా గ్రూప్ లీడర్ ప్రవీణ్ నుంచి తనకు ఉదయం 9.05 గంటలకు మెసేజీ వచ్చిందని సద్గురు చెప్పారు. ఆ తరువాత 9.14కు ఆ భవన సముదాయాన్ని వరద ముంచెత్తిందని అన్నారు. గ్రూప్ లీడర్ ప్రవీణ్‌తో ఈశా ఫౌండేషన్ రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని చెబుతూ కన్నీటి పర్యంత మయ్యారు. కొన్ని క్షణాలకు తేరుకున్న ఆయన మళ్లీ మాట్లాడుతూ ప్రవీణ్ వద్ద ఉన్న నేపాల్ ఫోన్ నెంబర్ ఆ రోజంతా యాక్టివ్‌గా లేదని చెప్పారు. 'ఆయన దాటి వచ్చి ఉంటే నేపాల్ ఫోన్ యాక్టివ్ అయ్యి ఉండేది. కానీ అలా జరగలేదు. అంటే, గ్రూప్ మొత్తం ఇమిగ్రేషన్ సెంటర్‌లోనే ఉండి ఉంటుంది' అని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తాను మరికొంత మందితో కలిసి అక్కడికి వెళ్లేందుకు భారత్, చైనాల అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టిబెట్‌లో మంచు చరియలు విరిగిపడటంతో అక్కడి నదిలో పోటెత్తిన వరద దిగువ ఉన్న నేపాల్‌లో జలప్రయళం సృష్టించినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో 170 మంది మరణించగా, 1500 మంది గల్లంతయ్యారు. ఈ ఘటనలో గల్లంతైన భారతీయుల్లో 100 మంది ఆచూకీ తెలిసినట్టు సమాచారం.

# ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉందని, అయితే అది క్రమశిక్షణకు లోబడి ఉండాలన్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే కాంగ్రెస్‌లోనే స్వేచ్ఛ ఎక్కువన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. ఇకపోతే తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు సర్ నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ హస్తగతానికి హరీష్‌రావు కుట్ర: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారని చెప్పారు. బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు సిఎం రేవంత్‌రెడ్డితో, బిజెపితో దోస్తానా చేస్తున్నారని ఆరోపించారు. బిజెపితో హరీష్ రావు దోస్తీకి సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయన్నారు. ఇప్పుడు తాను బిఆర్ఎస్‌లో లేను అని, ఆ పార్టీ ఎటు పోయినా తనకు సంబంధం లేదని అన్నారు. కానీ హరీష్‌రావు గురించి ప్రజలకు తెలియాలనే ఈ విషయం బయటకు చెబుతున్నానన్నారు.

.తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ అయ్యారని మండిపడ్డారు. బ్రహ్మణ పరిషత్‌కు చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఆంధ్రావాళ్లను నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ చైర్మన్‌గా ఉన్న బసవరాజు శ్రీనివాస రాజు అనే వ్యక్తి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అని, తెలంగాణను ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తికి ఆ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బ్రహ్మణులలో అర్హులు లేరా..? అని నిలదీశారు.యాదగిరి గుట్ట బోర్డు మెంబర్లలో ఆంధ్రా హీరో భార్యకు పదవి కట్టబెట్టారని విమర్శించారు. తెలంగాణ వాళ్ల పైసలతో కట్టిన గుడిలో ఆంధ్రావాళ్లకు పెత్తనం ఎలా ఇస్తారన్నారు. జనసేనకు చెందిన ఓ ఎంపీ కుమారుడు 6 కోట్ల కారు వేసుకోని ఒడిశాకు చెందిన 25 ఏళ్ల అమ్మాయిని గుద్ది చంపితే సిఎం పట్టించుకోలేదని పేర్కొన్నారు.

# ఆడపిల్లలను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం!

### అమ్మాయిలపై దాడులను అరికట్టాలి
### కఠినమైన మహిళా రక్షణ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి





**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగస్టు 27:** చౌటుప్పల్: ఆడపిల్లలకు సమాజంలో సంపూర్ణ రక్షణ కల్పించడంతో పాటు, వారు స్వేచ్ఛగా చదువుకొని తమ జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల గర్ల్స్ కన్వీనర్ పల్సం సృజన డిమాండ్ చేశారు.రక్షాబంధన్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నలంద డిగ్రీ కళాశాల కమిటీ విద్యార్థినులతో కలిసి చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికల భద్రత, విద్య, సమాన అవకాశాలపై విద్యార్థినీలు తమ డిమాండ్లను పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ మరింత కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఒక అన్నగా ఆడపిల్లలకు అండగా నిలిచి, వారి భద్రతకు భరోసా కల్పించాలని సీఐ మన్మధ కుమార్‌ను కోరారు. మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడే వారిలో చట్టం పట్ల భయం కలిగేలా కఠినమైన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కొనసాగుతున్న బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. బాలికలకు చిన్న వయసులోనే వివాహాలు చేయకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు, బాల్యవివాహాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు."ఆడపిల్ల అంటే ఇంటికే పరిమితం కావడం కాదు.. ఆకాశమే హద్దుగా చదువుకొని, తన కాళ్లపై తాను నిలబడి, సమాజంలో గౌరవంగా జీవించే హక్కు ప్రతి బాలికకు ఉంది" అని విద్యార్థినీలు పేర్కొన్నారు.ఆడపిల్ల పుట్టడాన్ని భారంగా భావించే ఆలోచనలను సమాజం నుంచి తొలగించాలని, ప్రతి బాలికకు విద్య, స్వేచ్ఛ, భద్రత, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు, అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నలంద డిగ్రీ కళాశాల కమిటీ విద్యార్థినీలు, ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తిగుళ్ళ శ్రీనివాస్, మండల నాయకులు సుర్వి అరవింద్, పోలేపల్లి మల్లేష్, విద్యార్థినీలు చంద్రిక, శ్రీవల్లి, పావని, శిరీష, దీప తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర ధరల మంటలో పేద, మధ్యతరగతి కుటుంబాలు

- ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం
- చౌటుప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి




**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగస్టు 27:** చౌటుప్పల్: దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరుగుతున్న ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితి నెలకొందని చౌటుప్పల్ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి విమర్శించారు.కూరగాయలు, పప్పులు, నూనెలు, బియ్యం, పాలు, గ్యాస్‌తో పాటు ప్రతి నిత్యావసర వస్తువు ధర పెరగడంతో సామాన్యుడి కుటుంబ బడ్జెట్ పూర్తిగా తారుమారైందన్నారు. ఒకవైపు ఆదాయాలు పెరగకపోయినా మరోవైపు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ధరల నియంత్రణపై కఠిన చర్యలు చేపట్టి, పేదలు మరియు మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు."ప్రజల వంటింట్లో మంటలు మండుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. నిత్యావసర ధరలను అదుపులోకి తీసుకురావడమే కాకుండా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను కాపాడే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలి" అని ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు.పెరుగుతున్న ధరల భారాన్ని వెంటనే తగ్గించకపోతే పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

# చౌటుప్పలలో ఘనంగా మద్దెలమ్మ అమ్మవారి పదవ వార్షిక బోనాల మహోత్సవం

### అంగరంగ వైభవంగా బోనాల సమర్పణ..
### భక్తులకు అన్నప్రసాద వితరణ..
### సాయంత్రం సారంగధర యక్షగానం







**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగస్టు 27:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మణికంఠ నగర్‌లో ప్రతిష్ఠించిన శ్రీ శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారి పదవ వార్షిక బోనాల మహోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఉదయం శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం నుంచి మహిళలు బోనాలతో ప్రత్యేక ఊరేగింపుగా బయలుదేరి, బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ రామాలయం పురవీధుల గుండా మణికంఠ నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.బోనాల మహోత్సవానికి వచ్చిన భక్తుల కోసం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.అనంతరం సాయంత్రం చౌటుప్పల కర్చీరు వద్ద శ్రీ శ్రీ మద్దెలమ్మ మాత నాట్య కళామండలి వారి సౌజన్యంతో సారంగధర యక్షగానం ప్రదర్శన నిర్వహించారు. కళాకారుల ప్రదర్శన భక్తులను, స్థానిక ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ యక్షగాన ప్రదర్శన ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, బడుగు లక్ష్మయ్య, బడుగు జయప్రకాష్, గోశిక అంజయ్య, వనం రాజు, చిక్క నరహరి, గోశిక కరుణాకర్, పెద్ది కృష్ణ, కందగట్ల ఆనంద్, పిల్లలమర్రి యాదగిరి, కర్నాటి శ్రీనివాసులు, కడవేరు శంకరయ్య, గోశిక పాండు, శాంతి శ్రీ, కోడి వనిత, బడుగు పావని, గడ్డం పద్మశ్రీ, గోశిక సత్యనారాయణ, బడుగు శ్రీరాములు, గోశిక రవి, గజం బృహమహర్షి, కోడి నరసింహ తదితరులు పాల్గొన్నారు.పదవ వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా మణికంఠ నగర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. భక్తుల సహకారంతో ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.


# రామన్నపేటలో వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళన



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:**
పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలని రామన్నపేటలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం అనంతరం సుభాష్ సెంటర్ లో మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు.కేంద్ర విధానాల వల్ల నిత్యావసర, గ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగి పేదలపై భారం పడుతోందని జిల్లా అధ్యక్షులు జల్లెల్ల పెంటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ధరలు నియంత్రించి పేదలకు సబ్సిడీపై సరుకులు ఇవ్వాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పాల్గొన్నవారు. కందుల హనుమంతు, మేడి ముకుంద, అవనగంటి నగేష్, ఉంద్రాతి నరసింహ, నాగటి లక్ష్మణ్, శానకొండ వెంకటేశ్వర్లు, ఎడ్ల ధనమ్మ, పిట్టల పద్మ, చెన్ని స్వామి, నరసింహచారి, గొర్రె నాగిటి ఉపేందర్, తాళ్లపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, కొమ్ము నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుబేదారిలో జీకేఆర్ ఫ్యాషన్ & ఫిల్మ్ అకాడమీ ప్రారంభం

- అకాడమీ నిర్వాహకులు రాజేష్, ఐశ్వర్యలకు ఘన సన్మానం
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీసీసీ జనరల్ సెక్రటరీ మారంరెడ్డి కౌటిల్ రెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 27:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం సుబేదారిలో నూతనంగా ప్రారంభించిన జీకేఆర్ ఎంటర్టైన్మెంట్స్ ఫ్యాషన్ & ఫిల్మ్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా అండ్ కమ్యూనికేషన్ సెల్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డితో కలిసి హనుమకొండ జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ మారంరెడ్డి కౌటిల్ రెడ్డి పాల్గొన్నారు. అకాడమీ నిర్వాహకులు రాజేష్, ఐశ్వర్యలను ఘనంగా సన్మానించి, నూతనంగా ప్రారంభించిన అకాడమీ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఫ్యాషన్, ఫిల్మ్ రంగాల్లో యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు ఈ అకాడమీ మంచి వేదికగా నిలవాలని వారు పేర్కొన్నారు.

# ఆనందోత్సాహాల మధ్య క్రాంతి హైస్కూల్లో రాఖి

### - క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హై స్కూల్ ముందస్తుగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులచే రాఖీ పండుగను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి సాంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థిని విద్యార్థులచే కొనసాగిస్తూ అవగాహన కల్పిస్తూ, రక్షాబంధన్ అంటే నాకు నువ్వు రక్ష, నీకు నేను రక్ష అన్నా చెల్లెల అనుబంధం తో పాటు స్నేహానికి గుర్తుగా రాఖీ పండుగ నిర్వహించడం జరుగుతుందని ఈ ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులకు తెలియచెప్పారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని లౌడియా వాక్యాన్ని గ్రామంలో స్మోట్ రేషన్ కార్డుల పంపిణీ సర్పంచ్ భూక్య బాజీ మిట్టు చేతుల మీదుగా అర్హులైన కార్డు హోల్డర్లకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు రేషన్ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి రానున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడ బీమన , వార్డు సభ్యులు భూక్య చిట్టీ రవి , భూక్య పులియా. విజన్. తిరుపతి. లావుడ్యా. పులియా.పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ప్రజల సంక్షేమమే లక్ష్యంప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా లావుడియా వాగ్య నాయక్ గ్రామం ప్రజలతో కలిసి ముందుకు సాగుతోంది.



# ఘనంగా తీజ్ పండుగ వేడుకలు



**తొలిఅక్షరం/నెల్లికుదురు ఆగస్టు 27:** నెల్లికుదురు మండలం రత్తిరం తండా గ్రామంలో పవిత్రమైన తీజ్ పండుగ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాలాజీ నాయక్ పాల్గొని తండావాసులకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ తీజ్ పండుగ అనేది సంప్రదాయాలను పాటిస్తూ మహిళలు యువత గ్రామస్తులు గ్రామ పెద్దలు తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా రతిరం తండా ప్రజలు ఐక్యత సంప్రదాయ సంస్కృతి ఆత్మీయతకు ఈ తీజ్ పండుగ ప్రతీకంగా నిలిచాయి. ఈ పండుగ వేడుకలను విజయవంతం చేసిన తండావాసులకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.




## రామన్నపేట మండలం ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- జి .సతీష్ ఎస్సై రామన్నపేట**

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:**రామన్నపేట మండల ప్రజలకు వివిధ గ్రామల ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు నా ఇంటి ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.

## రామన్నపేట మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- ఏ.రాములు ఎంపీడీవో రామన్నపేట**




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:** రామన్నపేట మండల ప్రజలకు వివిధ శాఖల అధికారులకు వివిధ గ్రామాల సర్పంచులకు ప్రజాప్రతినిధులకు ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.

## రామన్నపేట మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- లాల్ బహదూర్ శాస్త్రి ఎమ్మార్వో రామన్నపేట**




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:**రామన్నపేట మండల ప్రజలకు. వివిధ శాఖల అధికారులకు ప్రజాప్రతినిధులకు నా ఇంటి ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.

## రామన్నపేట మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- బండ మధుకర్ రెడ్డి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:** రామన్నపేట మండల ప్రజలకు కొమ్మాయిగూడెం గ్రామ ప్రజలకు. వివిధ పార్టీల నాయకులకు వివిధ శాఖల అధికారులకు. బిజెపి పార్టీ శ్రేణు లకు నా ఇంటి ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.


## నీర్నంల గ్రామ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- జెట్టి శివప్రసాద్ యాదవ్ బి.ఆర్.ఎస్. వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు**



**తొలి అక్షరం/ రామన్నపేట ఆగస్టు 27:** రామన్నపేట మండల ప్రజలకు నీర్నంల గ్రామ ప్రజలకు రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు.

## సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా వినోద్ కుమార్ రాథోడ్



**తొలి అక్షరం/ఏన్కూర్ ఆగస్టు 27:** ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం హిమామ్ నగర్‌కు చెందిన భుక్యా వినోద్ కుమార్ రాథోడ్‌ను సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ ఉప్పల్‌లో నిర్వహించిన సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భుక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్, జిల్లా అధ్యక్షులు భుక్యా నరసింహ నాయక్ సమక్షంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా భుక్యా వినోద్ కుమార్ రాథోడ్‌ను ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఇస్లావత్ చందు నాయక్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించారు. నూతనంగా నియమితులైన నాయకులు జాతి ఐక్యత, గిరిజనుల హక్కుల పరిరక్షణ, గిరిజన సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రమాణం చేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని వినోద్ కుమార్ రాథోడ్ తెలిపారు.

## హైదర్‌నగర్ వాసులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన కంటెంట్ కార్పొరేటర్ ఇక్రాన్

**అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరకాలం వర్ధిల్లాలి.. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి**

**హైదర్‌నగర్ ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్ష**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 27:** హైదర్‌నగర్: అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా హైదర్‌నగర్ వాసులందరికీ కంటెంట్ కార్పొరేటర్ ఇక్రాన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ ప్రతి కుటుంబంలో సోదరసోదరీమణుల అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రతి ఇంటా సంతోషం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. హైదర్‌నగర్ ప్రజలంతా పరస్పర ప్రేమాభిమానాలతో, ఆనందోత్సాహాలతో రాఖీ పౌర్ణమిని జరుపుకోవాలని కంటెంట్ కార్పొరేటర్ ఇక్రాన్ కోరారు.

## ఆత్మీయుల మధ్య హరిహర ప్రసాద్ సుమనశ్రీ వివాహ వేడుక

**- హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల సీనియర్ జర్నలిస్ట్ దేసూ లక్ష్మణ్, శోభారాణి దంపతుల కుమారుడు దేసూ హరిహర ప్రసాద్, సుమనశ్రీల వివాహ మహోత్సవం ఖమ్మం జిల్లా కేంద్రంలో వైభవంగా జరిగింది. ఆత్మీయులు, బంధుమిత్రులు, పాత్రికేయులు, రాజకీయ ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ వేడుక సందడిగా సాగింది. వివాహానికి హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందమయంగా సాగాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ ఘటిక అజయ్‌కుమార్ సైతం నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నెక్కొండరెడ్లవాడ పీఏసీఎస్ చైర్మన్లు చల్ల శ్రీపాల్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, టీపీసీసీ సభ్యులు, జర్నలిస్టులు పూర్ణచందర్, సురేష్, సుధాకర్ తదితరులు హాజరై హరిహర ప్రసాద్‌సుమనశ్రీ దంపతులకు శుభాకాంక్షలు అందజేశారు. దేసూ లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో పాటు పలువురు పాత్రికేయులు, శ్రేయోభిలాషులు, తాటిపల్లి శివకుమార్, బొల్లె బోయిన వీరస్వామి, మూసిన మాధవ్ , పలు గ్రామాల ప్రస్తుత సర్పంచులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ,లు వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## ఘనంగా స్నేహ ప్రగతి హైస్కూల్‌లో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు

**- స్నేహ ప్రగతి హై స్కూల్ కరస్పాండెంట్ కే, అశోక్ కుమార్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 27:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్నేహ ప్రగతి హై స్కూల్లో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చెట్లకు రాఖీలు కట్టి, "వృక్షో రక్షతి రక్షితః" అనే సందేశాన్ని చాటారు. "మనం చెట్లను రక్షిస్తే, చెట్లు మనలను రక్షిస్తాయి" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కె. అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ కె. సంధ్యారాణి, ఉపాధ్యాయులు వీరభద్రయ్య, దేవేందర్, మానస, వేమలత, శ్రీ విద్య, సౌదామణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ నగర్ ఆడపడుచులకు గాజుల సుజాతక్క రాఖీ శుభాకాంక్షలు

**రాజీవ్ గాంధీ నగర్‌లోని మహిళలకు మాజీ కార్పొరేటర్ ఆత్మీయ సందేశం**

**అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరకాలం వర్ధిల్లాలి.. ప్రతి ఇంటా సంతోషం వెల్లి విరియాలి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 27:** రాజీవ్ గాంధీ నగర్‌లోని ఆడపడుచులు, మహిళలందరికీ 15వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గాజుల సుజాతక్క రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గాజుల సుజాతక్క మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, ఆత్మీయతలను మరింత బలపరిచే పవిత్రమైన వేడుక అని అన్నారు. రాజీవ్ గాంధీ నగర్‌లోని ప్రతి ఆడపడుచు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐకమత్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## బంజారా సేవాలాల్ సమాజ్ వారి తీజ్ ఉత్సవలలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోబంజారా సేవా లాల్ సమాజ్ వారు నిర్వహించిన తీజ్ ఉత్సవాలలో పాల్గొని మహిళా మణులతో నృత్యంచేసిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ సోసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి,రెడ్లవాడ సోసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజెటి బిక్షపతి,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ఎంఎ సెల్ మండల అధ్యక్షులు పోలిశెట్టి బాను జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు దూదిమెట్ల రాజమౌళి మాజీ విద్యా కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణ రావు మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ చల్లా పాపి రెడ్డి సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బూర్గు నరేష్ గౌడ్ బిర్రు కమల్ హాసన్ వార్డ్ సభ్యులు మౌటం మౌనిక యాట శ్రావణి కక్కెర్ల విజయ బంజారా సేవసమితి అధ్యక్షులు బిచ్చ నాయక్ ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్ కోశాధికారి మాలోత్ సూర్య నాయక్ సంఘ సభ్యులు మహిళా మణులు తదితరులు పాల్గొన్నరు.

## నారపల్లిలో ఘనంగా కట్టమైసమ్మ బోనాలు

- **శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ**
- **భక్తిశ్రద్ధలతో పాల్గొన్న నారపల్లి గ్రామ ప్రజలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 27:** నారపల్లి: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నారపల్లి గ్రామంలోని శ్రీ పెద్ద చెరువు కట్టమైసమ్మ గుడి వద్ద బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కట్టమైసమ్మ అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారగా, అమ్మవారి నామస్మరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను విజయవంతం చేశారు.

**రాఖీ బంధం: దూర తీరాల్లో**
**ఉన్నా... కన్నీటి పారవశ్యమై**
**కదిలించే సోదర బంధం**
**ఒకే కడుపున పుట్టి ఒకే గూటిలో**
**పెరిగిన రోజులు**
**చిన్నపాటి కలహాల వెనుక దాగున్న**
**అగాధమైన మమకారాలు**
**నేడు దూరాల గోడల వెనుక**
**మౌనంగా రోసిపోతుంటే**
**రాఖీ దారమై నిలిచింది**
**మన బాల్యపు జ్ఞాపకం.**
**పరాయి ఇంటి దీపమై అక్క**
**వెళ్లిపోయాక**
**ఇంటి గుమ్మం ముందర తమ్ముడి**
**ఒంటరి నిరీక్షణ**
**ఏ దేశమున్నా, ఏ సుదూర తీరాల్లో**
**ఉన్నా**
**చేతికి కట్టే ఆ పట్టుదారంలో చెల్లెలి**
**శ్వాస వినబడుతుంది.**
**కంటిపాపలా చూసుకున్న అన్న చేతికి**
**రాఖీ కడుతూ చెల్లి చిందించే**
**ప్రతి ఆనంద భాష్పం**
**కాలం మమ్మల్ని ఎంత దూరం**
**విసిరేసినా**
**గుండె లోతుల్లో చావని**
**ప్రేమానుబంధానికి సాక్ష్యం.**
**కన్నపేగుల అనురాగానికి కన్నీటి**
**కానుక ఈ బంధం**
**నాడు పంచుకున్న నవ్వులు నేడు**
**కన్నీళ్ళై మెరుస్తుంటే**
**రాఖీ పౌర్ణమి వేళ ప్రతి సోదరుని**
**హృదయం**
**చెల్లెలి తలపులతో ఆర్ద్రంగా**
**తడిసిపోతుంది.**

**- తాడూరి సంపత్ (సీనియర్ జర్నలిస్ట్)**



# ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి

**- దాతృత్వం చాటుకున్న ఆర్మీ జవాన్ మడతరాజకుమార్, పాఠశాలలో ఘనసన్మానం.**





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని అప్పలరావుపేట లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాక్ సూట్, స్టేషనరీ మెటీరియల్ పంపిణీ ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని నెక్కొండ మండలం అప్పలరావుపేట సర్పంచ్ ఊడుగుల అశోక్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ లు అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామంలో గురువారం ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఊడుగుల రాజ్ కుమార్ 35 వేల రూపాయలు వెచ్చించి టీ షర్ట్ ప్యాంట్ షూస్ (ట్రాక్ సూట్) స్టేషనరీ మెటీరియల్ సొంత డబ్బులు వెచ్చించి విద్యార్థులకు అందజేశారు. ఇండియన్ ఆర్మీలో జవానుగా మాతృభూమి రుణం తీర్చుకుంటూ పుట్టిన ఊరులో పేద విద్యార్థులకు చేయూత నిస్తూ తన దాతృత్వాన్ని చాటుకొన్నారు. పాఠశాలలో గురువారం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్మీ జవాన్ ,దాత ఊడుగుల రాజ్ కుమార్ ,సర్పంచ్ ఊడుగుల అశోక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తో పాటు పలువురు గ్రామస్తులు హాజరయ్యారు .దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ మాతృభూమికి సేవలు అందిస్తున్న దాత, ఇండియన్ ఆర్మీ జవాన్ ఓడుగుల రాజ్ కుమార్ తమ సొంత ఊరిలోని పేద విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ ఉదారత చాటుకున్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి అవసరమైన షూస్, టీ-షర్ట్స్, ప్యాంట్లు (ట్రాక్ సూట్లు) మరియు స్టేషనరీ మెటీరియల్‌ను ఆయన సొంత ఖర్చులతో ఉచితంగా అందజేశారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు గ్రామ సర్పంచ్ ఊడుగుల అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ముందుకు వచ్చిన ఆర్మీ జవాన్ రాజ్ కుమార్ ను సర్పంచ్, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ"మాతృభూమి రక్షణ కోసం సరిహద్దుల్లో రాత్రింబవళ్లు శ్రమిస్తూనే, కన్న ఊరిని, ఇక్కడి పిల్లల భవిష్యత్తును గుర్తుంచుకుని సహాయం అందించడం మడత రాజ్ కుమార్ గొప్పతనానికి నిదర్శనం. ఒక ఆర్మీ జవాన్‌గా దేశ సేవ చేస్తూ, ఈ రోజు మన అప్పలరావుపేట పాఠశాల పేద విద్యార్థులకు తోడ్పాటునందించడం మన గ్రామానికంతటికీ గర్వకారణమున్నారు. విద్యార్థులంతా రాజ్ కుమార్ ని స్ఫూర్తిగా తీసుకుని, బాగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సదుపాయాలు లేక ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఆయన ఆలోచన అభినందనీయమన్నాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ:"ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సమాజం నుంచి లభించే ఇలాంటి ప్రోత్సాహం వారిలో ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుంది. విద్యార్థుల అవసరాలను గుర్తించి, వారందరికీ ఉపయోగపడేలా ట్రాక్ సూట్లు, షూస్, స్టేషనరీ అందించిన ఆర్మీ జవాన్ ఓడుగుల రాజ్ కుమార్ గారికి పాఠశాల యజమాన్యం మరియు విద్యార్థుల తల్లిదండ్రుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇలా తమ పాఠశాలలకు, గ్రామాలకు చేయూతనందిస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సుధాకర్, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ బృందం రవీంద్రనాథ్ గీత యాకయ్య భూలక్ష్మి వెంకట్రాజం దయాకర్ రమేష్ నూరజ్ శ్రీనివాసచారి , పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నెక్కొండ గ్రామపంచాయతీలో ప్రత్యేక సమగ్ర ఓటర్ నమోదు ప్రక్రియ సర్ పై గ్రామసభ

**- నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**







**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 27:**వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్ అధ్యక్షతన ప్రత్యేక సమగ్ర ఓటర్ నమోదు ప్రక్రియ పై గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ తహసీల్దార్ రాజకుమార్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఉపసర్పంచ్ సింగం శ్రావణి, డిటి రవి లు హాజరైనారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజకుమార్, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ ఓట్లు తొలగింపునకు గురైన వాటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వచ్చేనెల 15లోపు సరి చూసుకునే అవకాశం ఉంటుందని, ఫామ్ 6,7,8 ల ద్వారా వివిధ రూపాలలో ఓట్లను తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు .నెక్కొండ గ్రామంలోని ఏడు బూతులలో సుమారు 630 వరకు ఓట్లు షిఫ్టింగ్, చనిపోయినవారు, మరియు డబుల్ పేర్లు ఉన్న వారి రూపంలో తొలగించడం జరిగిందన్నారు. ఇలాంటి వారి పేర్లు గ్రామ సభలో చదివి వినిపించడం జరిగిందని వివరించారు. నెక్కొండ మండలంలో సర్ ప్రక్రియను చాలా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నెక్కొండ రెవెన్యూ సిబ్బందిని బి ఎల్‌ఓ లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూక్య రవి, కందిక ఉమా, యాట శ్రావణి వినీత్, మౌటం మౌనిక కృష్ణంరాజు, చల్లా విష్ణు రెడ్డి, దేవన బోయిన విజేందర్, కక్కెర్ల విజయ ఐలయ్య, ముద్ర బోయిన శ్రీకాంత్, చొప్పరి జ్యోతి శ్రీకాంత్, జి పి ఓ లు రాధిక, రజనీకాంత్, బి ఎల్ ఓ లు, సొసైటీ డైరెక్టర్ కెవి సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, గరికపాటి కృష్ణారావు, చల్లా కిషన్ రెడ్డి, కక్కెర్ల నాగయ్య, వడ్డే సంతోష్, రామారపు రాము,మూసిన సారయ్య, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీరని లోటు.. సీనియర్ నేత 'మునిగ మొగిలి' కన్నుమూత!



**చివరి శ్వాస వరకూ కాంగ్రెసే ఊపిరి..**

**కడవరకు పార్టీ జెండాతోనే అంతిమ వీడ్కోలు!**

**కాట్రపల్లికి తరలివచ్చి కండువా కప్పి ఘన నివాళు లర్పించిన డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్**

**మొగిలి త్యాగం, సేవలు మరువలేనివి: ఏంఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 27:** కేసముద్రం:కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా అంకితభావంతో సేవలు అందించిన సీనియర్ నాయకులు మునిగ మొగిలి మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు తుదిశ్వాస విడిచారు. కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ఆయన మృతి చెందారన్న వార్తతో గ్రామంలోనూ, మండల కాంగ్రెస్ వర్గాల్లోనూ తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి. **కడవరకు పార్టీ జెండాతోనే..!** తన మరణానంతరం కూడా కాంగ్రెస్ పార్టీ జెండాతోనే తన అంతిమ వీడ్కోలు జరగాలని మొగిలి జీవించి ఉన్న కాలంలోనే కోరుకున్నారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. పార్టీ పట్ల ఆయనకున్న నిలువెత్తు అభిమానాన్ని, చివరి కోరికను గౌరవిస్తూ కాంగ్రెస్ వర్గాలు విలక్షణంగా నివాళులర్పించాయి. మునిగ మొగిలి మృతి విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ విషయాన్ని డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ఉమా మురళి నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె వెంటనే కాట్రపల్లి గ్రామానికి చేరుకుని, భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి అశ్రునయనాల మధ్య ఘన నివాళు లర్పించారు. **కుటుంబానికి కొండంత అండ..** ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ.. "పార్టీ బలోపేతానికి మునిగ మొగిలి గారు చేసిన సేవలు, పడిన శ్రమ ఎప్పటికీ మరువలేనివి. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి, కాట్రపల్లి గ్రామానికి తీరని లోటు. కాంగ్రెస్ జెండానే ఊపిరిగా బ్రతికిన ఇలాంటి మహోన్నత నాయకుడిని కోల్పోవడం విచారకరం. పార్టీ కోసం నిలబడిన ప్రతి కార్యకర్తకూ కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. అనంతరం మృతుని భార్య వెంకటమ్మ, కుమారుడు హరీష్, కుమార్తెలు సలీమా, అలీమాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. **తరలివచ్చిన నేతలు ముగిసిన అంతిమయాత్ర:** మునిగ మొగిలిఅంతిమ యాత్రలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య నేతలు: ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, ఆర్టీఐ మెంబర్ రావుల మురళి, జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ వీరేష్ యాదవ్, కట్ట ప్రభాకర్. స్థానిక ప్రజాప్రతినిధులునాయకులు: కాట్రపల్లి సర్పంచ్ ఎదురుబోయిన సూరయ్య, ఉపసర్పంచ్ చాగంటి యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు జల్లే యాకాంబరం, ఉపాధ్యక్షుడు పుట్ట ప్రభాకర్, నాయకులు లక్ష్మణ్ నాయక్, వార్డు సభ్యులు జల్లే మహేష్, కే. కృష్ణవేణి, కే. కలమ్మ, పుట్ట ధనమ్మ. సీనియర్ నాయకులు: సిరికొండ మల్లయ్య, బారా శ్రీనివాస్, అడప రవీందర్, సోలాపురం సంజీవరెడ్డి, బేతు సత్యం, లాల్‌సింగ్, బోడ నరేష్, బావుసింగ్, చంద్రయ్య, బొంత సంపత్, శివ, నరేష్ తదితరులు పాల్గొని మొగిలి గారికి కడసారి వీడ్కోలు పలికారు.





## ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం**

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:**రామన్నపేట మండల ప్రజలకు ఇంద్రపాల నగరం గ్రామ ప్రజలకు ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.

## రామన్నపేట మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ**




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:** రామన్నపేట మండల ప్రజలకు పల్లివాడ గ్రామ ప్రజలకు. నా ఇంటి ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.

## ఉత్త టూరు గ్రామ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- కోళ్ల రామకృష్ణ సర్పంచ్ ఉత్త టూరు సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:** రామన్నపేట మండల ప్రజలకు ఉత్త టూరు గ్రామ ప్రజలకు అధికారులకు ప్రజాప్రతిని ధులకు నా ఇంటి ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:**యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన మిర్యాల శ్యాంసుందర్ కుమారుడి వివాహానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రామన్నపేట మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- ఎస్కే చాంద్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్**

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:** రామన్నపేట మండల ప్రజలకు వివిధ పార్టీల నాయకులకు వివిధ శాఖల అధికారులకు. తెలంగాణ ఉద్యమకారులకు నా ఇంటి ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు



# నెల్లికుదురులో ఎంఆర్ పిఎస్, ఎంఎస్పి నూతన మండల కమిటీలు ఎన్నిక

### మండల అధ్యక్షుడిగా వెంకన్న మాదిగ అధికార ప్రతినిధిగా జెల్లె ఉపేందర్





**తొలి అక్షరం/నెల్లికుదురు ఆగస్టు 27:** నెల్లికుదురు మండలం స్థానిక కేంద్రం అమూల్య గార్డెన్లో నిర్వహించినపోలేపాక ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన కమిటీల ఎంపిక పాల్గొని ఎన్నిక ప్రక్రియ నిర్వహించిన జన్ను దినేష్ మాదిగ నెల్లికుదురు మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్స్‌లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎమ్ఎస్పి నూతన మండల కమిటీలను గురువారం ఎన్నుకున్నారు. నెల్లికుదురు మండల ఇన్‌చార్జి పోలేపాక ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జి జన్ను దినేష్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.ఎమ్మార్పీస్ మండల కమిటీ, మండల అధ్యక్షుడిగా వెంకన్న మాదిగ, అధికార ప్రతినిధిగా జల్లే ఉపేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా హెచ్. రవి మాదిగ, చాగంటి ప్రశాంత్ మాదిగ, ఉపాధ్యక్షులుగా జల్ల రమేష్ మాదిగ, వెల్తూరి నవీన్ మాదిగ, లంజాపెల్లి సురేష్ మాదిగ, కోశాధికారిగా శివల నాగేష్ మాదిగ, కార్యదర్శులుగా ఈశ్వర్ మాదిగ, హెచ్. అశోక్ మాదిగ ఎన్నికయ్యారు.ఎమ్మెస్పి మండల కమిటీ,మండల అధ్యక్షుడిగా కడారి ఐలయ్య మాదిగ, అధికార ప్రతినిధిగా ఇడపాక రవి మాదిగ, కార్యదర్శిగా బొల్లం ఎల్లయ్య మాదిగ, ఉపాధ్యక్షుడిగా గుండెపాక వెంకన్న మాదిగలను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## రైతులు మల్బరీ సాగు మొగ్గుచూపాలి



**తొలిఅక్షరం/నెల్లికుదురు ఆగస్టు 27:** నెల్లికుదురు స్థానిక కేంద్రంలో రైతులకి మల్బరీ సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. కేంద్ర సిల్క్ బోర్డు 75 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంలో మల్బరి సాగు విస్తీర్ణంను పెంచే క్రమంలో నా పట్టు నా అభిమానం కార్యక్రమాన్ని శాస్త్రవేత్త జె శ్రీకాంత్ రైతులకి మల్బరి సాగుపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రస్తుతం మల్బరీ సాగు చేస్తున్న రైతులను నెల్లికుదురు పిలిపించి వారికి కేంద్ర సిల్క్ బోర్డు కర్ణాటక రాష్ట్రానికి చెందిన మైసూర్ శాస్త్రవేత్తలు శ్రీకాంత్ నాయక్ ప్రస్తుత మల్బరీ సాగులో ఎదుర్కొంటున్న వేరుకుళ్ళు తెగులు వంటి సమస్యలు తెలుసుకుని వాటిని సాఫ్ మరియు రోడ్డు పిక్స్ వాటికి పరిష్కారాలు గురించి శాస్త్రవేత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతాంగం పంట మార్పిడి ద్వారా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేపట్టి ఎకరానికి రెండు లక్షలు ఆలయం పొందాలని అవగాహన కల్పించారు. ఇంజనీర్ ఇంజనీరింగ్ జీతంతో సమానమని చెప్పడం జరిగింది. సామూహికంగా మల్బర్ సాగు చేపట్టాలని దీనికి కోతుల మరియు దొంగల బెడద లేదని ఒక సంవత్సరంలో ఐదు నుండి 6 పంటల వరకు తీసుకోవచ్చని ఎక్కువ స్థాయిలో ఎరువులు అవసరం లేదని పురుగుమందులు ఎక్కువ అవసరం ఉండదని రైతులు మల్బరీ సాగుపై ముగ్గు చూపాలని చెప్పడం జరిగింది. కేంద్ర పట్టు బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేర,రేషమ్ మేర అభిమానం 2.0 కార్యక్రమంలో భాగంగా నిన్న క్షేత్ర పర్యటన నిర్వహించిన కార్యక్రమంలో మహబాద్ జిల్లా రైతులు జిల్లా పట్టు పరిశ్రమ అధికారులు సురేష్, రాజయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే వీరస్వామి, అధ్యాపకులు మొక్కిర ప్రకాష్ బాబు,మహేందర్, పాల్గొన్నారు.

## తీజ్ పండుగ ఉత్సాహంలో నెక్కొండ మండల మాజీ ఎంపీపీ ఘటిక అజయ్ కుమార్



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 27:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బంజారా సేవాలాల్ సమాధి సంఘం తీజ్ పండుగ ఉత్సవాలలో పాల్గొన్న నెక్కొండ మండల మాజీ ఎంపీపీ ఘటిక అజయ్ కుమార్, నెక్కొండ బంజారా సేవలాల్ సమాజ్ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొనారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పదవ తరగతి మిత్ర బృందం



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అమీన్ పేట వాస్తవ్యులు డెక్క ప్రతిభ సాంబ రాజ్ దంపతుల పుత్రుడు డెక్క ఆర్విక్ రాజ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట కోర్టు ఏజీపి బండి శివకుమార్ నక్షత్ర యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరుగు నరేష్ ,నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, నెక్కొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు బొల్లా రంజిత్ యాదవ్, కూస విజేందర్, డెక్కా అనిల్,పత్తిపాక గ్రామ వార్డు సభ్యులు కవిత మహేందర్ సభ్యులు అశోక్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 27:**
వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొర్పోల్ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ కార్యదర్శి కర్ర చేన్నారెడ్డి–సుకన్య దంపతుల కుమారుడు "నాగరాజు రెడ్డి – లాస్య రెడ్డి"ల వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్ చౌహన్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, రెడ్లవాడ, నెక్కొండ సొసైటీ చైర్మన్లు ఆవుల శ్రీనివాస్, చల్లా శ్రీపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి బిక్షపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోలిశెట్టి భాను ప్రకాష్, ఏజీపీ బండి శివ, డిసిసి సభ్యులు దూదిమెట్ల రాజు, సర్పంచ్ సూర్య, నాయకులు పడాల రవి, మాజీ సర్పంచ్ రవి, గ్రామ అధ్యక్షుడు భీమన్న, వెంకటేశ్వర్లు, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడా శ్రీకాంత్, బిర్రు కమలహాసన్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాపై గ్రామ సభ నిర్వహించిన శ్రీరామగిరి సర్పంచ్ మాదారి ప్రశాంత్



**తొలి అక్షరం/నెల్లికుదురు ఆగస్టు 27:** నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిన్న సర్ ఓటర్ జాబితా పై గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభకు గ్రామ సర్పంచ్ మాదారి ప్రశాంత్, అధ్యక్షతన వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ ప్రశాంత్ మాట్లాడుతూ సర్ ఓటర్ జాబితాకు సంబంధించిన అంశాలపై గ్రామస్తులకు వివరించారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేర్ల నమోదు తొలగింపు మార్పులు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని బిఎల్ఓ కు సూచించారు. ప్రస్తుత 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు మామ్ 6 ద్వారా కొత్త ఓటు నమోదు చేసుకోవాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు అధికారులు జిపిఓ విజయ్, వార్డు మెంబర్లు బి ఎల్ ఓ రామగిరి ఉప్పలయ్య, విజయలక్ష్మి, బిఎల్ఏలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేగుల గ్రామంలో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన సర్పంచ్ కొమురయ్య



**తొలి అక్షరం/కొడకండ్ల ఆగస్టు 27:** అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని రేగుల గ్రామ సర్పంచ్ కొమురయ్య తెలిపారు.కొడకండ్ల మండలం రేగుల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొమురయ్య, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, జీపీవో, రేషన్ డీలర్ మరియు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సమక్షంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సంతోషంగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొమురయ్య మాట్లాడుతూ... ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా గ్రామ ప్రజలు సులభంగా, ఎలాంటి వ్యత్యాసం లేకుండా తమకు రావాల్సిన నిత్యావసర సరుకులను పొందే వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ పాలకవర్గం, అధికారులు మరియు గ్రామ పెద్దల సహకారం నిరంతరం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, జిపిఓ, రేషన్ డీలర్, పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ ఓటర్ జాబితా పై గ్రామ సభ నిర్వహించిన మునిగలవీడు సర్పంచ్ చైతన్య నాగరాజు



**తొలి అక్షరం/నెల్లికుదురు ఆగస్టు 27:**నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిన్న సర్ ఓటర్ జాబితా పై గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభకు గ్రామ సర్పంచ్ చైతన్య నాగరాజు అధ్యక్షతన వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ చైతన్య మాట్లాడుతూ సర్ ఓటర్ జాబితాకు సంబంధించిన అంశాలపై గ్రామస్తులకు వివరించారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేర్ల నమోదు తొలగింపు మార్పులు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని బిఎల్ఓ కు సూచించారు. ప్రస్తుత 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు మామ్ 6 ద్వారా కొత్త ఓటు నమోదు చేసుకోవాలని యువకులకున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు వార్డు మెంబర్లు పాపారావు,బి ఎల్ ఓ కవిత బిఎల్ఏలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేములపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా గ్రామసభ

**తొలి అక్షరం/మిర్యాలగూడ/ఆగస్టు27: వేములపల్లి:** తెలంగాణ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వేములపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ హేమలత, గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటర్ల జాబితా, కొత్త ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితాలో పేర్ల పరిశీలన, మార్పులుచేర్పులు, నమోదు ప్రక్రియపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ స్పందన, బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లు , వార్డు సభ్యులు మాతంగి సుధీర్, ఎస్.కే. హాజీ, నవీద్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాఖీలతో మెరిసిన విజ్ఞాన్ హైస్కూల్

- చిన్నారుల చేతుల్లో రాఖీల సందడి.. సోదరభావంతో నిండిన పాఠశాల ఆవరణ
- రాఖీ బంధం ప్రేమానురాగాలకు ప్రతీక.. ప్రిన్సిపల్ గంజి అర్చన రెడ్డి



**తొలి అక్షరం/ఇనుగుర్తి ఆగస్టు 27:** రాఖీ పౌర్ణమి వేడుకలకు ముందుగానే ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో గురువారం రాఖీ ప్రీ ఫెస్టివల్‌ను ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకోవడంతో పాఠశాల ఆవరణలో సందడి నెలకొంది. చిన్నారుల చిరునవ్వులు, రాఖీల రంగులతో పాఠశాల మొత్తం పండుగ కళను సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గంజి అర్చన రెడ్డి మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి కేవలం పండుగ మాత్రమే కాదని, సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆత్మీయత, పరస్పర రక్షణకు ప్రతీక అని తెలిపారు. సోదరి సోదరుడి క్షేమాన్ని కోరుతూ రాఖీ కడితే.. సోదరుడు ఆమెకు ఎల్లప్పుడూ అండగా ఉంటాననే భరోసా ఇస్తాడని వివరించారు. ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ బంధాల విలువలను చిన్ననాటి నుంచే పరిచయం చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఉపాధ్యాయులు వెనగండ్ల చంద్రమోహన్, బోళ్ల సుజాత, కారంపూరి అనూష, ఉడుత శ్వేత, కదిరి రమ్య, గండి రమ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాలలో రాఖీ ప్రీ ఫెస్టివల్‌ను ఆహ్లాదకరంగా నిర్వహించిన యాజమాన్యాన్ని తల్లిదండ్రులు అభినందించారు.

# మోత్కూల గూడలో ఎస్ఐఆర్‌పై గ్రామసభ..

- ఓటర్ల జాబితా సవరణపై ప్రజలకు అవగాహన
- సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో సార్ గ్రామసభ



**తొలి అక్షరం/నందిగామ, ఆగస్టు27:** నందిగామ మండలంలోని మోత్కూల గూడ గ్రామంలో గురువారం సార్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై గ్రామసభ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో ఆదేశాల మేరకు ఉదయం 9:30 గంటలకు గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. వివరాల్లో తప్పులు లేదా మార్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రజలు సహకరించాలని సూచించారు. గ్రామంలో ఓటర్ల వివరాల పరిశీలన, సవరణ ప్రక్రియ సక్రమంగా జరిగేలా అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వానరసి నర్సింహ్, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నర్సింహులు, గ్రామ కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అన్నయ్యలకు ముందస్తు రక్షాబంధన్

- షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో వేడుకలు
- పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు27:** షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో పోలీసు అన్నయ్యలకు ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం అసెంబ్లీ ఇన్‌చార్జ్ పుట్నాల సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. సీతారాంకు బీజేవైఎం నాయకులు ముందస్తు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి, స్వీట్లు అందించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అందిస్తున్న సేవలను నాయకులు కొనియాడారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో కూడా విధుల్లో ఉంటూ ప్రజలకు భద్రత కల్పిస్తున్న పోలీసుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయతకు ప్రతీక అని, పోలీసు సిబ్బందితో సోదరభావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీజేవైఎం నాయకులు తెలిపారు. సమాజంలో శాంతి, భద్రత కోసం పోలీసులు చేస్తున్న కృషికి కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు వివేక్, విజయ్, ప్రశాంత్, రాధిక, నందిని, పూజ, ఫలక్, మనోజ్ఞ, శ్రేయ, హరిక, సరిత, నందిని, శ్రీనిధి, శ్రీజతో పాటు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ జిల్లా బాధ్యులుగా పెద్దవంగర మండల నాయకుల ఏకగ్రీవ ఎన్నిక

**తొలి అక్షరం/పెద్దవంగర ఆగస్టు 27:** మహబూబాబాద్‌లోని బాలాజీ గార్డెన్‌లో నిర్వహించిన పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ జిల్లా ఎన్నికల్లో పెద్దవంగర మండలానికి చెందిన పలువురు నాయకులు జిల్లా కార్యవర్గంలో కీలక బాధ్యతలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మండల అధ్యక్షులు గంగిశెట్టి రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ పాషా తెలిపారు. ఎన్నికైన జిల్లా బాధ్యులు: జిల్లా అసోసియేట్ అధ్యక్షులు: సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు: బోనగిరి వేణు మాధవ్, శ్రీధర్, జిల్లా కార్యదర్శులు: సురేందర్, రవీందర్ గా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా బాధ్యులు మాట్లాడుతూ... తమ ఎన్నికకు సహకరించి, సేవ చేసే అవకాశం కల్పించిన మండల అధ్యక్ష, కార్యదర్శులకు, ఇతర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సంఘ బలోపేతం కోసం అహరహం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను విజయవంతం చేయాలి



**తొలి అక్షరం/కొడకండ్ల ఆగస్టు 27:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతీ పౌరుడికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని కొడకండ్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సురేష్ నాయక్ పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా కొడకండ్ల మండలం చెరువుముందు తండాలో సర్పంచ్ తూకారాం నాయక్ అధ్యక్షతన గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సురేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఓటర్ల జాబితా సవరణపై పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు , సూపర్వైజర్లు మరియు స్థానిక నాయకులు తమ పరిధిలోని ప్రతి బూత్‌ను అత్యంత బాధ్యతతో పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాల్లోని ప్రతి ఇంటినీ పలకరిస్తూ ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. ఈ ప్రక్రియలో శ్రేణులు పాటించాల్సిన ముఖ్యమైన అంశాలు: సమగ్ర ఓటర్ల జాబితా పరిశీలన: ప్రతీ బూత్‌లోని ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించి, గ్రామంలో నివసిస్తున్న అర్హులైన ప్రతి పౌరుడి పేరు జాబితాలో ఉందో లేదో సరిచూసుకోవాలి. కొత్త ఓటర్ల నమోదు : ఓటు హక్కు పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి ఫారమ్-6 ద్వారా కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకునేలా పూర్తి సహాయసహకారాలు అందించాలి. వివరాల సవరణ : ఓటర్ల పేర్లు, తండ్రి/భర్త పేరు, వయస్సు, లింగం లేదా చిరునామా వంటి వివరాల్లో ఏవైనా తప్పులు దొర్లి ఉంటే, వాటిని ఫారమ్-8 ద్వారా సరిచేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలి. అనర్హుల పేర్లపై అభ్యంతరాలు : నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పేర్లు, బోగస్ ఓట్లు లేదా అర్హత లేని వారి పేర్లు గుర్తించినట్లయితే, తగిన ఆధారాలతో ఫారమ్-7 ద్వారా అధికారులకు అభ్యంతరాలు సమర్పించాలి. యువతపై ప్రత్యేక శ్రద్ధ: ముఖ్యంగా 01-10-2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తయ్యే ప్రతి యువతీ యువకుడిని గుర్తించి, వారిని మొదటిసారి ఓటర్లుగా నమోదు చేయించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి. అర్హత కలిగిన ఓటరు కూడా ఓటర్ల జాబితా నుంచి చోటు కోల్పోకుండా చూడటం మన అందరి ప్రాథమిక బాధ్యత అని సురేష్ నాయక్ పేర్కొన్నారు. అధికారులు, సర్పంచ్, స్థానిక నాయకులు సమన్వయంతో వ్యవహరించి ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూకారాం నాయక్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసులు, మున్సిపల్ కార్మికులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీలు

## ఆడపిల్లలను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం

## షాద్‌నగర్‌లో పోలీసు, మున్సిపల్ సిబ్బందికి ముందస్తు రక్షాబంధన్






**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 27:** షాద్‌నగర్‌లో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌తో పాటు మున్సిపాలిటీ కార్మికులకు విద్యార్థులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. "ఆడపిల్లలను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం" అనే నినాదంతో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ సెక్రటరీ వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల రక్షణ, శాంతిభద్రతల కోసం పోలీసులు, పట్టణ పరిశుభ్రత కోసం మున్సిపల్ కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లోనూ విధులు నిర్వహిస్తూ ప్రజలకు భద్రత, పరిశుభ్రత కల్పిస్తున్న వారి సేవలకు కృతజ్ఞతగా రాఖీలు కట్టినట్లు తెలిపారు. రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్, రామ్‌చరణ్, శివవంశీ, విష్ణుతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

## - సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక రక్షాబంధన్:సాయి ప్రసన్న చారి





**తొలి అక్షరం/పెద్దవంగర ఆగస్టు 27:** పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులకు రాఖీలను పంపిణీ చేసి, ఒకరికొకరు రాఖీలు కట్టుకునేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జనగాం జిల్లా ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు సాయి ప్రసన్న చారి మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలలో రక్షాబంధన్ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని అన్నారు. తోబుట్టువుల అనురాగానికి, సోదరభావానికి, రక్షణకు రాఖీ పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను, ప్రేమానురాగాలను పెంపొందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని, చిన్నతనం నుంచే పిల్లలలో దేశభక్తి, సాంప్రదాయాలపై గౌరవం పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు కలిసి విద్యార్థులకు రాఖీ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, వారిచే రాఖీలు కట్టించారు. ఒకరికొకరు తీపి తినిపించుకుంటూ విద్యార్థులు వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా కేంద్రాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవంతి కళాశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

## బ్రహ్మకుమారీస్ సోదరీమణులచే రాఖీ బంధనం

## నిస్వార్థ సేవలను కొనియాడిన చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు




**తొలి అక్షరం/హైదరాబాద్ ఆగస్టు 27:** బర్కత్‌పురలోని అవంతి డిగ్రీ & పీజీ కళాశాలలో రక్షాబంధన్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల నడుమ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ సిస్టర్ సుమలత, సిస్టర్ వసంత విచ్చేశారు. ఈ సందర్భంగా వారు కళాశాల ప్రిన్సిపాల్, హెచ్ఆర్ డైరెక్టర్, యాజమాన్య ప్రతినిధులు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి రాఖీలు కట్టి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారు ప్రసంగిస్తూ రక్షాబంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది రక్షణ, ఆత్మ పవిత్రత మరియు విశ్వ సోదరభావానికి సజీవ ప్రతీక అని వివరించారు.

కళాశాల చైర్మన్, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఎం. శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో నైతిక విలువలు, శాంతి మరియు ఆధ్యాత్మికతను పెంపొందించడంలో బ్రహ్మకుమారీస్ సంస్థ అందిస్తున్న నిస్వార్థ సేవలను ఆయన విశేషంగా కొనియాడారు. అనంతరం సమాజ శ్రేయస్సుకై ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తున్న బ్రహ్మకుమారీస్ ప్రతినిధులను కళాశాల యాజమాన్యం తరఫున ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలతో కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణంతో పాటు ఆధ్యాత్మిక భావన వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రంగస్థలంను మించి




## టాక్సిక్‌పై మిక్స్‌డ్ టాక్

### భారీ నష్టాలు తప్పవంటూ సోషల్ మీడియా కూత

కేజీఎఫ్ స్టార్ యశ్ హీరోగా, దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' కు రిలీజ్‌కు ముందు భారీ అంచనాలు నెలకొనడంతో అడ్వాన్స్ బుకింగ్స్‌లో అదిరిపోయే స్పందన లభించింది. అయితే సినిమా విడుదలైన తర్వాత మాత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ప్రీమియర్ షోల నుంచే సినిమాపై డివైడ్ టాక్ మొదలైంది. అడ్వాన్స్ బుకింగ్స్ కారణంగా తొలి రోజు భారీ ఓపెనింగ్స్ నమోదైనప్పటికీ, దీర్ఘకాలంలో సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ మేరకు నిలబడుతుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో 'టాక్సిక్' తెలుగు థియేట్రికల్ హక్కులను దక్కించుకున్న ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజుకు భారీ నష్టాలు తప్పవంటూ సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది. 'టాక్సిక్' సినిమాపై ప్రారంభం నుంచే భారీ బజ్ నెలకొంది. యశ్‌కు 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్, సినిమా భారీ స్థాయిలో రూపొందడం, పాన్ ఇండియా రిలీజ్ వంటి అంశాలు బిజినెస్‌పై ప్రభావం చూపాయి. ఈ సినిమాపై ఉన్న నమ్మకంతో దిల్ రాజు తెలుగు హక్కులను దక్కించుకున్నారని ప్రచారం జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లోనూ సినిమాపై చిత్రబృందం చూపించిన విశ్వాసం భారీగా కనిపించింది. మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ మిశ్రా ఈ సినిమా రూ.2,000 కోట్ల వసూళ్ల సామర్థ్యం ఉన్న ప్రాజెక్ట్ అని చెప్పినట్లు దిల్ రాజు ప్రస్తావించడం అప్పట్లో వైరల్ అయింది.ఆ నమ్మకంతోనే తెలుగు రాష్ట్రాల్లో 'టాక్సిక్'ను భారీ ఎత్తున థియేటర్లలో విడుదల చేశారు. కానీ విడుదలైన మొదటి రోజే టాక్ అంచనాలకు భిన్నంగా రావడంతో ఇప్పుడు బాక్సాఫీస్ రన్‌పై చర్చ సాగుతోంది.'టాక్సిక్'కు డివైడ్ టాక్ రావడంతో కొందరు నెటిజన్లు దిల్ రాజు భారీగా నష్టపోతారంటూ పోస్టులు పెడుతున్నారు. రూ.100 కోట్ల వరకు నష్టం వస్తుందని కూడా సోషల్ మీడియాలో లెక్కలు వైరల్ అవుతున్నాయి.

## మరోమారు సుక్కుతో రామ్‌చరణ్ జోడీ



టాలీవుడ్ నుంచి రాబోతున్న అత్యంత క్రేజీ ప్రాజెక్టుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, స్టార్ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా కూడా ఒకటి. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' టాలీవుడ్‌లో ఎంతటి సంచలన విజయాన్ని నమోదు చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ హిట్ కాంబినేషన్ మరోసారి జతకట్టబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. రామ్ చరణ్ ఇటీవల 'పెద్ది'తో భారీ విజయాన్ని అందుకోగా, మరోవైపు సుకుమార్ 'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనాత్మక విజయాన్ని నమోదు చేశారు. తమ తమ కెరీర్‌లో భారీ విజయాల తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేయబోతుండటం ఈ ప్రాజెక్ట్‌పై మరింత హైప్‌ను పెంచుతోంది. అంతేకాదు, 'రంగస్థలం' వంటి ఐకానిక్ సినిమాను అందించిన కాంబినేషన్ కావడంతో ఈసారి ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. సుకుమార్ మార్క్ కథనం, రామ్ చరణ్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ మరోసారి కలిస్తే బాక్సాఫీస్ వద్ద మరో భారీ సంచలనం నమోదవుతుందని అభిమానులు ఇప్పటికే అంచనా వేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై నిర్మాత రవి శంకర్ చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కాంబినేషన్‌పై అభిమానులు ఎంతటి అంచనాలు పెట్టుకున్నా, వాటిని మించే స్థాయిలో సినిమా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం. సినిమా టైటిల్, కథాంశం, ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్‌కు సంబంధించిన వివరాలు ఎప్పుడు బయటకు వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. అధికారిక ప్రకటన వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తాజా టాక్ ప్రకారం, ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ ఈ ఏడాది నవంబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం రామ్ చరణ్, సుకుమార్ ఇద్దరూ తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నేపథ్యంలో, ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ ఎలా ఉండబోతుందనేది కూడా ఆసక్తికరంగా మారింది.



## రకుల్ నోట శూర్పణఖ కథ.. తెలియని విషయాలు బయటపెట్టిన నటి!

రామాయణంలో శూర్పణఖ అంటే చాలామందికి వెంటనే గుర్తుకొచ్చేది ప్రతినాయకురాలి పాత్రే. కానీ, 'రామాయణ' చిత్రంలో తాను పోషిస్తున్న శూర్పణఖ పాత్రలో అంతకుమించిన కోణాలున్నాయని నటి రకుల్ ప్రీత్ సింగ్ చెప్పింది. ఆ పాత్రలోని అనేక అంశాలు తనను ఈ సినిమా వైపు ఆకర్షించాయని తెలిపింది.రావణుడి సోదరిగా శూర్పణఖ పాత్రలో రకుల్ కనిపించనుంది. లంకలో అత్యంత అందమైన మహిళల్లో ఆమె ఒకరని చెబుతారని రకుల్ గుర్తుచేసుకుంది. ఆమెకు అహంకారం ఉన్నప్పటికీ.. పాత్రలో చాలా కోణాలున్నాయని చెప్పింది. నటిగా అలాంటి పాత్రలను ఆవిష్కరించడం ఆసక్తికరంగా ఉంటుందని తెలిపింది. స్క్రిప్ట్ చదివే వరకు శూర్పణఖ జీవితం గురించి తనకు తెలియని విషయాలు చాలానే ఉన్నాయని రకుల్ చెప్పింది. లక్ష్మణుడు ఆమె ముక్కు కోసిన ఘటనకు ముందు, తర్వాత జరిగిన పరిణామాలను సినిమాలో కొత్త కోణంలో చూపిస్తున్నట్లు వెల్లడించింది. రాముడిని శూర్పణఖ ఎలా కలుస్తుందన్న విషయాల్లోనూ కొత్త అంశాలు తెలుసుకున్నానని తెలిపింది.రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్, సన్నీ డియోల్, రవి దూబే కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోంది. 'రామాయణ: పార్ట్-1' 2026 నవంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## నటుడు నారాయణరావు కన్నుమూత




ప్రముఖ నటుడు జీవీ నారాయణ రావు (73) కన్నుమూశారు. ఆయన ఇకలేరనే విషాదకర వార్తను నటి కరాటే కల్యాణి సోషల్‌మీడియా వేదికగా వెల్లడించారు. నారాయణ రావు 100కు పైగా చిత్రాల్లో నటించారు. 1976లో కె.బాలచందర్ దర్శకత్వం వహించిన 'అంతులేని కథ' చిత్రంతో నటుడిగా పరిచయమైన ఆయన.. తొలి సినిమాకే ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. మద్రాస్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకున్న నారాయణరావు.. రజనీకాంత్, చిరంజీవిలకు మంచి మిత్రుడే. 'అంతులేని కథ', 'ముత్యాల పల్లకి', 'అంగడి బొమ్మ', 'చిలకమ్మ చెప్పింది', 'గ్యాంగ్ లీడర్', హిట్లర్ వంటి సినిమాల్లో నటించారు. దేవాంతకుడు, ఇంటికో రుద్రమ్మ, యముడికి మొగుడు, పెళ్ళి నీకు శుభం నాకు సినిమాలను నిర్మించారు. నారాయణరావు మృతిపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సంతాపం తెలిపింది. నారాయణరావుకు ఒక కుమారుడు, కుమార్తె. ప్రస్తుతం ఇద్దరూ విదేశాల్లో ఉంటున్నారు. కృష్ణాజిల్లా కురుమద్దాలి గ్రామంలో జన్మించిన నారాయణ రావు బాల్యం, విద్యాభ్యాసం గుంతకల్లులో సాగింది. గిడుగు విశాలాక్షి వద్ద భరతనాట్యం, నటరాజ రామకృష్ణ వద్ద కూచిపూడి నృత్యం, ఎ.ఆర్.కృష్ణ వద్ద నటన నేర్చుకున్నారు. చదువుకునే రోజులలో మహమ్మద్ బీన్ తుగ్లక్, ప్రతాపరుద్రీయం, మంచుతెర తదితర నాటకాలలో నటించారు. దివంగత సినిమా నటులు కోట శ్రీనివాసరావు, నూతన ప్రసాద్, దేవదాస్ కనకాల తదితరులు నారాయణరావుకు రంగస్థల మిత్రులు. సినిమాలతో పాటు పలు టి.వి.సీరియళ్లలోనూ నారాయణ రావు నటించారు.

-----------------

## రణబాలి రిలీజ్ అక్టోబర్16కు మార్పు




రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'రణబాలి' పై కీలక అప్డేట్ వచ్చింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన సాంగ్, గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. భారీ యాక్షన్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ముందుగా ఈ సినిమాను సెప్టెంబర్ 11 ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాలతో విడుదలను వాయిదా వేశారు.తాజాగా 'రణబాలి' కొత్త రిలీజ్ డేట్‌ను చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 16న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ లుక్‌తో కూడిన కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. పోస్టర్‌లో కనిపిస్తున్న ఇంటెన్స్ లుక్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. కొత్త రిలీజ్ డేట్ ప్రకారం దసరా సీజన్‌కు దగ్గరగా 'రణబాలి' ప్రేక్షకుల ముందుకు రానుంది. పండుగ సెలవులు, భారీ స్టార్ ఇమేజ్ ఉన్న హీరో సినిమా కావడంతో బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌పై మేకర్స్ భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే తేదీకి సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'జైలర్ 2' కూడా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ఆసక్తికరమైన బాక్సాఫీస్ క్లాష్‌కు తెరలేచింది. ఒకవైపు విజయ్ దేవరకొండకు తెలుగు రాష్ట్రాలతో పాటు నార్త్ ఇండియా, ఇతర భాషల్లోనూ మంచి మార్కెట్ ఉంది. మరోవైపు రజినీకాంత్‌కు దేశవ్యాప్తంగా భారీ ఫ్యాన్ బేస్ ఉండటంతో ఈ రెండు సినిమాల పోటీపై ఇప్పటి నుంచే చర్చ మొదలైంది.




## అల్లు అర్జున్‌కు అరుదైన గౌరవం

### ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్‌పై మెరిసిన హీరో

అగ్రకథానాయకుడు అల్లు అర్జున్ మరో ఘనత సాధించారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ఫోర్బ్స్ ఇండియా 'షోస్టాపర్స్ 2026' ప్రత్యేక సంచిక కవర్ పేజీపై ఆయన మెరిశారు. ఈ సందర్భంగా పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులు, సినిమాలో కథ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. బాలీవుడ్, దక్షిణాది సినిమా లేదా మరే ఇతర ప్రాంతీయ సినిమా అయినా సరే.. బాక్సాఫీస్ వద్ద ఆదరణ పొందాలంటే కథే ప్రధానం. మంచి కంటెంట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా హిట్ అవుతుంది. కొత్త కథను ప్రేక్షకులకు అందించడమే అన్నిటికంటే ముఖ్యం' అని అల్లు అర్జున్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సినిమాల్లోని నటీనటుల స్టార్‌డమ్ కంటే కూడా సరైన కథే చిత్ర విజయాన్ని నిర్ణయిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 2025 జనవరి నుంచి 2026 మార్చి వరకు సినిమాలు, ఓటీటీ, క్రీడలు, సంగీతం, టెలివిజన్.. ఇలా వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100 మంది తారల జాబితాను 'షోస్టాపర్స్' పేరుతో ఫోర్బ్స్ ఇండియా తాజాగా విడుదల చేసింది. ఈ లిస్ట్‌లో ఇండస్ట్రీకి చెందిన పలువురు నటీనటులు చోటు దక్కించుకున్నారు. అల్లు అర్జున్‌తో పాటు అమితాబ్ బచ్చన్, మోహన్ లాల్, రజనీకాంత్, రామ్ చరణ్, షారుక్ ఖాన్, ఆమిర్ ఖాన్, అక్షయ్ కుమార్, ఏఆర్ రెహమాన్, బాబీ దేవోల్, దుల్కర్ సల్మాన్, మాధవన్, రణ్‌వీర్ సింగ్, రిషబ్ శెట్టి, కల్యాణి ప్రియదర్శన్, కంగనా రనౌత్ ఇందులో ఉన్నారు.